నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 23, ఫిబ్రవరి 2024






# దారులన్నీ మేడారం వైపే



2 లో..

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. భారతదేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే ఈ జాతరకు వెళ్లేందుకు దారులన్నీ మేడారం వైపే క్యూ కట్టాయి.వివిధ రాష్ట్రాల నుంచి కోట్ల మందికి పైగా హాజరు అవుతారని అంచనా దేశంలోనే అత్యంత జన సమూహాముతో నిర్వహించుకునే గిరిజనుల ఆరాధ్య దైవములైన సమ్మక్క-సారలమ్మ జాతర ఈ రోజు బుధవారం ప్రారంభం కానుంది. రాష్ట్ర నలుమూలలతో పాటు రాష్ట్రాల నుండి గిరిజనులతో పాటు గిరిజనేతర భక్తులు మేడారానికి పయనము కాగా దారులన్నీ మేడారం వైపే చూపుతున్నాయి.





## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి తుమ్మల

-ఉమ్మడి జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటన
- పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



2 లో..

## నేడు జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు

-కలెక్టర్ ప్రియాంక అల.



2 లో..

## లారీ బైక్ ఢీకొని ఒకరు మృతి

మరొకరికి గాయాలు.



2 లో..

టేకులపల్లి సూర్య(మేజర్ న్యూస్)- ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారిలోని ఆరో మైలు సమీపంలో కొత్తగూడెం నుండి ఇల్లందువైపు వెళుతున్న ఇసుక లారీఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలైన సంఘటన గురువారం జరిగింది.

## బ్యాంకర్లు నిర్దేశించిన రుణ లక్ష్యాలను పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



4 లో..

## 15 రోజుల్లో ఇంటి స్థలాలను అందిస్తాం

- చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి





2 లో..

# దారులన్నీ మేడారం వైపే



ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారం దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర జరుగుతుంది.సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపధ్భాందవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారత దేశంలోనే వన దేవతలుగా పూజలందు కుంటున్నారీ సమ్మక్క-సారక్క. "దేశంలోనే అతి పెద్ద గిరిజనజాతర"గా ప్రచారం మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది.నెల రోజుల నుండి లక్షలాదిమంది భక్తులు సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్నప్పటికీ, గిరిజన పూజారులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈ జాతరకు దాదాపు కోటి మంది భక్తుల వరకు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్న తరుణంలోనే భక్తులు మేడారం పయనం అయినారు. నాటి వరంగల్ ఉమ్మడి జిల్లా నేటి ములుగు జిల్లాలోని తాడువాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను అధికారికంగా ప్రకటించ డంతోపాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలను చేపట్టినప్పటికీ కూడా నిత్యం ప్రతి జాతరలో ఏర్పాటు పూర్తి స్థాయిలో భక్తులకు ఉపయోగపడకుండా ఇబ్బందులకు ఇక్కట్లకు గురుచేస్తున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మేడారం వైపు పయనమైన భక్త జనానికి ఏదైనా సౌకర్యాలు కల్పించాలని కృత నిత్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉండగా దానికి అనుగుణంగా అధికార ఘనం చర్యలు చేపట్టి ప్రత్యేక ఏర్పాట్లను సమీక్షించుకుంటూ ముందుకు సాగుతున్నారు పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క లను గద్దలపై చేర్చే సమయానికి లక్షల మంది భక్తజనం మేడారం పరిసర ప్రాంతాలలో తమకు ఉండేందుకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేసుకొని నివాసం ఉండే ఏర్పాట్లకు సన్నద్ధమైనారు.

**బండి వెనక బండి కట్టి..**

బండి వెనక బండి కట్టి మేడారం కు బండి కట్టి అంటూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ములుగు, వెంకటపురం, తాడువాయి, ఎటునాగారం, నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి పరకాల భూపాలపల్లి తో పాటు చత్తీస్గడ్ ప్రాంతంలోని గిరిజనులు బండ్లపై జాతరకు చేరుకుంటారు తమ బండ్లకు అనువుగా ఎంపిక చేసుకుని ఆవాసాలను ఏర్పాటు ఇప్పటికే ఏర్పాటు చేసుకుంటున్నా భక్తులు మన రాష్ట్రము నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్గఢ్, జార?ండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో 1996 లో రాష్ట్ర పండుగగా అప్పటి ప్రభుత్వం గుర్తించింది.

**ఎవరు ఈ సమ్మక్క- సారక్కలు.**

నేటి జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండల ప్రాంతములోని పొలవాసను పాలించే గిరిజన దొర మేడరాజు వేటకని వెళ్లినప్పుడు ఒక పుట్ట మీద కేరింతలు కొడుతూ కనిపించిన పాపకే సమ్మక్క అని పేరు పెట్టి పెంచుకున్నాడు. సమ్మక్క వారికి పుట్ట మీద కనిపించే సమయంలో చుట్టూ పులులూ, సింహాలూ ఆమెకు రక్షణగా నిలవడం చూసి ఆమెని దైవాంశ సంభూతురాలిగా భావించారు. కన్నీరు సైతం ఎండిన కరువులో తమకు తోడుగా నిలిచేందుకు వచ్చిన దేవతగా ఆమెను కొలుచుకునేవారు. సమ్మక్క హస్తవాసి వారి నమ్మకాన్ని తరచూ రుజువు చేసేది. ఆమె చేత్తో ఆకుపసరు ఇస్తే ఎలాంటి రోగమైనా ఇట్టే నయమైపోయేదని. ఆమెను అతని మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజుకిచ్చి పెళ్ళి చేసాడు. ఈ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు. రాజ్య విస్తరణ కాంక్షతో కాకతీయ ప్రభువుమొదటి ప్రతాప రుద్రుడు పొలవాసపై దండెత్తాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు, మేడారం పారిపోయి అజ్ఞాతవాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే కోయరాజు "పగిడిద్దరాజు" కాకతీయుల సామంతునిగా ఉంటూ కరువు కాటకాల పరిస్థితుల కారణంగా కప్పం కట్టలేకపోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ గిరిజనులలో సార్వభౌమునికి వ్యతిరేకంగా విప్లవ భావాలు నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణంతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు, అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో సహా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారం పై దండెత్తుతాడు.సాంప్రదాయ ఆయుధాలు ధరించి పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, నాగమ్మ, జంపన్న, గోవింద రాజులు వేర్వేరు ప్రాంతాల నుండి గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించి వీరోచితంగా పోరాటం చేస్తారు. కాని సుశిక్షితులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక మేడరాజు, పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవింద రాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుండి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది. ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెదుక్కుంటూ వెళ్లిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు, కానీ ఆ ప్రాంతములో ఒక పుట్టదగ్గర పసుపు, కుంకుమలు గల భరిణె లభించింది. లిదాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

## 15 రోజుల్లో ఇంటి స్థలాలను అందిస్తాం

కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-కొత్తగూడెం పురపాలక సంఘములో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణము చేసుకొనుటకు గాను పట్టణంలోని పాత కొత్తగూడెం ఏరియా నందు గల ప్రభుత్వ భూమిని గుర్తించి అందులో 75 గ॥ఎములతో కూడిన 807 ప్లాట్ లను లేఅవుట్ తయారు చేసారూ . మాజీ శాసన సభ్యులు, జిల్లా కలెక్టరు , మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అద్వర్యంలో లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలను గతంలో ఇవ్వడం జరిగింది . లబ్దిదారుల సంక్షేమం దృష్ట్యా వారికి కేటాయించినటువంటి ప్లాట్ ను (భూమి) ని ఇచ్చువిషయమై కాపు సీతాలక్ష్మి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకొని వెళ్ళగా సానుకూలంగా స్పందించి అట్టి లబ్దిదారులకు భూమిని కేటాయించుటకు గాను తగు చర్యలు తీసుకోనవలసినదిగా ఆదేశించడం జరిగిందని చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి గురువారం ప్రకటనలో తెలిపారు . శాసన సభ్యుల ఆదేశాల మేరకు గురువారం పాత కొత్తగూడెం ఏరియా గల ఇళ్ళ పట్టాలు మంజూరు చేసినటువంటి లేఅవుట్ ప్రాంతమును మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి టౌన్ ప్లానింగ్ ఆఫీసరు ప్రభాకర్ , గౌరవ వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు సందర్శించి సదరు లబ్దిదారులకు 15 రోజులలో (భూమి)ని ఇచ్చుటకు గాను తగు ఏర్పాట్లు చేయవలసినదిగా టౌన్ ప్లానింగ్ అధికారికి ఆదేశించారు .

## లారీ బైక్ ఢీకొని ఒకరు మృతి మరొకరికి గాయాలు.

టేకులపల్లి ఎస్.ఐ. సైదా రాహుఫ్ కథనం ప్రకారముబొజ్జయిగూడెం సమ్మక్క సారమ్మ జాతరకు టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామ పంచాయతీ లోని పడమటి గుంపుకు చెందిన వాసం సాయి (26) మోకాళ్ళ భద్రం (30) ఇద్దరూ బైక్ పై ద్విచక్ర వాహనంపై బొజ్జాయిగూడెం లో ఉన్న సమ్మక్క సారలమ్మ దర్శనంకు వెళ్లి తిరిగి స్వగ్రామమైన టేకులపల్లి మండలానికి వస్తున్న క్రమంలో ఎదురు అతివేగంగా వచ్చిన ఇసుక లారీ అతివేగంగా వచ్చి ఢీకొనడంతో మోకాళ్ళ భద్రం అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వాసం సాయి కి రెండు కాళ్లు నుజ్జు నుజ్జు కావడంతో 108 లో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదా రాహుఫ్ తెలిపారు.

## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి తుమ్మల





పర్యటనలో మంత్రి తుమ్మలతో పాటు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు .సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్,రైతు సంఘం నాయకులు ఎన్. వి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానుకోండ రాధ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్ ,సూర్య (మేజర్ న్యూస్ )- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించారు. తల్లాడ మండలం అన్నారుగూడెంలో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభించారు. అనంతరం సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సిడ్స్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనను నేరుగా సంప్రదించాలన్నారు. ఈ

## నేడు జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ కుంభమేళా మేడారంలో జరిగే శ్రీ సమ్మక్క సారక్క జాతరలో ముఖ్యఘట్టమైన గురువారం నాడు సమ్మక్క సారక్క రాకను పురస్కరించుకొని జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొనే అవకాశం ఉన్నందున స్థానిక శాసనసభ్యులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తుల మేరకు నేడు జిల్లాలోని అన్ని పాఠశాలలకు స్థానిక సెలవు దినంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకల ప్రకటించారు. నేటి సెలవుకు బదులుగా, మార్చ్ 09 న ( రెండవ శనివారం) పని దినముగా ఉంటుందని ఆమె తెలిపారు.

# విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనకు సంసిద్ధం

- ఈనెల 28న ఎర్రగుంటలో జిల్లాస్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన.
-ఈనెల 27 వరకు ప్రాజెక్ట్ నమోదు గడువు...
- ప్రభుత్వ- ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అర్హులు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**-విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీసి వారి ప్రతిభను పదును పెట్టేందుకే జిల్లాస్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ఏర్పాట్లకు సంసిద్ధం చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారి ఎస్ చలపతి రాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28న విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన నిర్వహించబడుతుందని జిల్లా సైన్స్ అధికారి తెలిపారు .ఈ సందర్భంగా ఆయన గురువారం పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ, తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఒక్కరోజు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు, జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. పాల్గొనే విద్యార్థులు ఆరోగ్యం, లైఫ్ స్టైల్- పర్యావరణం, వ్యవసాయం, అంశాలపై ప్రదర్శన చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాల నుండి మూడు ప్రాజెక్టులు,



ఒక ఉపాధ్యాయుని మాత్రమే ప్రదర్శనకు అనుమతి ఇస్తామన్నారు. ఈనెల 27 లోపు విద్యార్థులు ఆన్లైన్ చేసుకొని ప్రాజెక్టులను నమోదు చేసుకోవాలని సూచించారు.

**-వ్యర్థాల నుండి ఉత్తమమైన ప్రదర్శనకు నగదు బహుమతి**

నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో ఈనెల 28న ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయిలో వ్యర్థాలనుండి ఉత్తమమైన ప్రదర్శన కార్యక్రమ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోని ఆరు నుండి తొమ్మిది తరగతుల విద్యార్థులు ప్రదర్శన చేయవచ్చని, వ్యర్థ పదార్థాలతో ఉపయోగకరమైన వస్తువులు, ఇతర పదార్థాలు తయారు చేయాలని సూచించారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు తమ వెంట పాఠశాల రౌండ్ స్టాంపును తీసుకురావాలన్నారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు. వివరాల కోసం డీఎస్ఓ, చరవాణి ద్వారా 9247296012, ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు ఆనంద్ కుమార్, తొలి అడుగు ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి వ్యాధిపై అవగాహన సదస్సు

**బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)-**

హెచ్ఐవి వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని వై ఆర్ జె లింక్ వర్కర్ బి జెరీనా అన్నారు. గురువారం లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎయిడ్స్, క్షయ, సుఖ వ్యాధులపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెచ్ఐవి అనేది అంటువ్యాధి కాదని హెచ్ఐవి అనేది నాలుగు రకాలుగా వస్తుందని సురక్షితం కానీ లైంగిక సంబంధాలు కలుషిత రక్తం మార్పిడి ద్వారా సోకుతుందని వివరించడం జరిగింది. ఏ ఆర్ టి మందులు వాడుతున్న వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం 4000 పెన్షన్ ఇస్తుందని తెలిపారు.గ్రామంలో ఎయిడ్స్ వ్యాధి చాప కింద నీరులా విస్తరిస్తుందని ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కిరణ్ ఏఎన్ఎం రోషమ్మ జయసుధ , ఆశా రమణ, లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పల్స్ పోలియోపై అంగన్వాడీ, ఆశావర్కర్లకు వైద్య సిబ్బందికి శిక్షణ





బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ పిహెచ్ సి వైద్యురాలు లక్ష్మిసాహితీ ఆధ్వర్యంలో పిహెచ్ సి లో అంగన్వాడీ, ఆశా వర్కర్లకు వైద్యసిబ్బందికి పల్స్ పోలియోపై గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరైన తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డిలు పల్స్ పోలియో పై అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, ఏఎన్ఎంలు, వైద్యసిబ్బందికి పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. మండలాన్ని మొత్తం నాలుగు రూట్లుగా విభజించి 44 బూత్లు ఏర్పాటు చేసి 2 ట్రాన్సిట్ పాయింట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి 0-5 ఏళ్లలోపు పిల్లలు 3105 మంది, 11 వలస కూలీ ప్రాంతాలను గుర్తించి 22 మంది 0-5 ఏళ్ల పిల్లలను గుర్తించడం జరిగిందన్నారు. అన్నిశాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంసీహెచ్ పీవో చైతన్య, వైద్యురాలు లక్ష్మిసాహితీ, హెచ్ఐవో రవి, అంగన్వాడీ, ఆశాలు, ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట వార్షికోత్సవ ఆహ్వానం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి, గోపయ్య తిరుపతమ్మ, మహాలక్ష్మి దేవాలయ జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట వార్షికోత్సవం నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు పానుగంటి రాఘవులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయంలో ఏర్పాటు చేసిన జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవాన్ని ఈనెల 24 పౌర్ణమి , శనివారం నాడు నిర్వహిస్తున్నామన్నారు. వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయంలో ఉదయం మంగళ తోరణం, అమ్మవార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, 11 గంటలకు గోపయ్య తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ వార్షికోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## నవదంపతులను ఆశీర్వదించిన మాజీ యం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )- మండల పరిధిలోని గురువాయిగూడెం గ్రామంలో గురువారం జరిగిన దారు బోయిన వారి వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు గురువాయిగూడెం గ్రామానికి చెందిన శేఖర్ బాబు వరలక్ష్మి దంపతుల కుమారుడు సాయి చరణ్ తేజ్ వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నూతన దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మైనారిటీ నాయకుడు అబ్దుల్ జిల్లా, యువ నాయకుడు దీపు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై ఎమ్మెల్యే జారేను కలిసిన డిసిసి జిల్లా జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామేలు



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) అశ్వారావుపేట నియోజకవర్గ రైతుల భూ సమస్యలపై డిసిసి జిల్లా జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామెల్ గురువారం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను గండుగులపల్లిలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి సమస్యలను వివరించారు నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీలు, ములకలపల్లి మండలంలో ఏడు గ్రామపంచాయతీలలో ఉన్న భూ సమస్యలతో పాటు మండల పరిధిలోని నాగుపల్లి భూదాన భూములకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లరు ఈ క్రమంలోనే సమస్యలను విని స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు ఈ దిశలోనే రైతును రాజు చేసే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులను అన్ని విధాల ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే జారే తెలిపారు రైతుల సమస్యలకు స్పందించిన తీరుకు డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సామెల్ ఎమ్మెల్యే జారేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టితో పాటు పలగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై కాల్పులను ఖండించిన ఎస్‌కెఎం నాయకులు




**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్**

ఢిల్లీలో రైతులపై కాల్పులు జరపడం దారుణమైన చర్య అని ఈ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్‌కెఎం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రం అశ్వారావుపేటలో ఢిల్లీలో రైతు ఉద్యమకారులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు ఉద్యమకారులపై పోలుసులు జరిపిన కాల్పులను తామ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కాల్పులు కారణంగా శుభ్ కరణ్ సింగ్ అనే యువ రైతు ప్రాణాలలను బలిగొన్న మోడీ ప్రభుత్వ ధమనకాండను ఖండిస్తూ మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం రైతుల ఎడల రైతులకి మద్దతు ధరల ఎడల దుర్మార్గమైన మొండి వైఖరిని అనుసరిస్తుందని దీనికి నిదర్శనమే నిన్న పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో జరిపిన దాడులని అన్నారు. యువరైతు మరణానికి కారణమైనటువంటి మోడీ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినేపల్లి ప్రభాకర్, సిపిఐ మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, ప్రజా పందా జిల్లా నాయకులు కంగాల కల్లయ్య, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల్లో ఎంపిడిఓ పర్యటన



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్ )– మండల పరిధిలోని కుంటల, బద్దు తండా, పెట్రాంచెలక , మొక%శీ% పాడు, ఎర్రాయి గూడెం, బోడు, కొప్పురాయి రామచంద్రు పేట, బర్లగూడెం గ్రామ పంచాయతీలలో తెలంగాణకు హరితహారం పథకంలో భాగంగా ఏర్పాటుచేసిన నర్సరీలను టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రవీంద్రా రావు గురువారం పరిశీలించడం జరిగింది. ప్రతి నర్సరీలో అన్ని విత్తనాలు మొలకెత్తే విధంగా పెంచాలని, షేడ్ నెట్ వెంటనే ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం మొక్కలకు నీరు పెట్టాలని, కలుపు లేకుండా చూడాలని సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీలక్ష్మి గణేష్ గాంధీ, అదనపు కార్యక్రమ అదికారి కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శులు రాములు, మహేందర్, సంజీవ్, పాషా, బాలకృష్ణ, నాగమణి, అశోక్, సాంకేతిక సహాయకులు ఈశ్వరి, ధనలక్ష్మి, చాన్మల్ క్షేత్ర సహాయకులు నరేష్ ,పూర్ణ, వెంకయ్య ,తులసిరామ్ ,రతన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై కాల్పులను ఖండించిన ఎస్‌కెఎం నాయకులు



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–ఢిల్లీలో రైతులపై కాల్పులు జరపడం దారుణమైన చర్య అని ఈ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్‌కెఎం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రం అశ్వారావుపేటలో ఢిల్లీలో రైతు ఉద్యమకారులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు ఉద్యమకారులపై పోలుసులు జరిపిన కాల్పులను తామ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కాల్పులు కారణంగా శుభ్ కరణ్ సింగ్ అనే యువ రైతు ప్రాణాలలను బలిగొన్న మోడీ ప్రభుత్వ ధమనకాండను ఖండిస్తూ మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం రైతుల ఎడల రైతులకి మద్దతు ధరల ఎడల దుర్మార్గమైన మొండి వైఖరిని అనుసరిస్తుందని దీనికి నిదర్శనమే నిన్న పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో జరిపిన దాడులని అన్నారు. యువరైతు మరణానికి కారణమైనటువంటి మోడీ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినేపల్లి ప్రభాకర్, సిపిఐ మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, ప్రజా పందా జిల్లా నాయకులు కంగాల కల్లయ్య, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు నిర్దేశించిన రుణ లక్ష్యాలను పూర్తిచేయాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–బ్యాంకర్లు నిర్దేశించిన విధంగా రుణ లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో రుణ లక్ష్యాల పురోగతిపై జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణ లక్ష్యాలను పూర్తిచేయాలని చెప్పారు. రుణ లక్ష్యాలకు సంబంధించిన వివరాలపై బ్యాంకర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోమొత్తం 5599.03 కోట్ల రుణ లక్ష్యం కాగా, అందులో ఇప్పటివరకు 4175.83 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు అధికారులు ఆమెకు తెలిపారు. అందులో వ్యవసాయనికి 4309.54 కోట్లకు గాను 1923.91 కోట్లు, స్మాల్ స్కేల్ పరిశ్రమ లకు 426.55 కోట్లకు గాను 377.32కోట్లు, విద్యారంగానికి 202.80 కోట్లకు గాను 7.45 కోట్లు, గృహ నిర్మాణానికి 536.22 కోట్లకు గాను 12.26 కోట్లు, ఇతర మౌలిక వసతులకు 50.02 కోట్లకు గాను 91.65 మొత్తం ఇప్పటివరకు మంజూరు చేయబడింది అని తెలిపారు. బ్యాంకర్లు వివిధ ప్రభుత్వ పథకాల ను ప్రజలకు చేరువ చేస్తూ త్వరితగతిన లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి విద్యా చందన, ఎల్డిఎం రామిరెడ్డి, నాబార్డు డీడీఎం సుజిత్, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, బ్యాంకుల రీజనల్ మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 3 నుంచి పల్స్ పోలియో..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మార్చి మూడో తేదీ నుంచి మూడు రోజులు పాటు మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక తెలిపారు. మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం వైద్యాధికారి పల్స్ పోలియోపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో మండలంలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. పిహెచ్సి పరిధిలో రెండు రూట్స్ లో 24 బూతులు ఏర్పాటు చేస్తున్నామని, 2489 పిల్లలకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్మన్నారు. వలస కూలీల ప్రాంతానికి వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. పీహెచ్సీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం 100 శాతం పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూలమ్మ, కృష్ణయ్య, ఎస్తర్ రాణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి ఘన నివాళి..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొళ్ళ ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నిర్వహించే దశదినకర్మలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరావు, ఆర్యవైశ్య మండల మాజీ అధ్యక్షులు దోసపాటి రాంబాబు వేరువేరుగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన మహెూన్నత వ్యక్తి లేకపోవడం పార్టీకి తీరని లోటు అని, పార్టీలకు అతీతంగా అందరితో ఐక్యమత్యంగా ఉంటూ పలు సలహాలు సూచనలు చేసేవాడని పలువురు పేర్కొన్నారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

## రేణుకాచౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన నయీమ్ ఖురేషి

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– హైదరాబాద్ లో బుధవారం మాజీ కేంద్ర మంత్రి వర్యులు రేణుక చౌదరి రాజ్య సభ కు ఎన్నిక నామినేషన్ సందర్భంగా సీనియర్ రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి రేణుక చావుదరీ ని బంజారా హిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . శుభాకాంక్షలు తెల్పిన వారిలో టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జలీల్ కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ ముఖ్యులూ పాల్గొన్నారు



# బిజెపి ప్రభుత్వం పతనం తప్పదు - రైతు సంఘాలు



## నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

రైతుల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలు నశించాలి రైతు సంఘాలు గళమెత్తరు. బిజెపి ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. ఢిల్లీలో రైతుల సమస్యల పరిష్కారం కోసం అనేక రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్న రైతుల పట్ల కర్కశ విధానాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని రైతు సంఘాల నేతలు ధ్వజమెత్తారు. రైతుల ఆందోళనలను అణిచివేయడానికి రైతులపై కాల్పులు జరిగిన ఘటనలో ఒక రైతు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఎంతోమంది రైతులు గాయపడ్డారని ఈ ఘటన దేశ రైతాంగానికి దేశ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని రైతు సంఘ నాయకులు విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా గురువారం పెనుబల్లి మండలం వీఎం బంజర్ రింగ్ సెంటర్ నందు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రైతులకు వ్యతిరేకంగా పనిచేసిన ప్రభుత్వం ఇప్పటివరకు నిలబడలేదని రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి దేశ ప్రజానీకం సిద్ధంగా ఉందని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొమ్మినేని సుధాకర్, గాయం తిరుపతి రావు, వ్యకాసం నాయకులు బీరెల్లి లాజరు, కొప్పుల వెంకటేశ్వరరావు, చిరంజీవి, నల్లమల ప్రతాప్, పొదిల భాస్కర్, తడికమళ్ళ వెంకటేశ్వరరావు, చిల్లిముంత ముత్తారావు, వెంకట నరసయ్య, మిద్దె స్వామి తదితరులు పాల్గొన్నారు

# పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు





**మధిర సూర్య మేజర్ న్యూస్**

మధిర మండల పరిధిలో గురువారం కాంగ్రెస్ పట్టణ, మండల నాయకులు పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. మొదటగా మధిర పట్టణానికి చెందిన అల్లాడి నాగరాజు తండ్రి అల్లాడి వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు,

అనంతరం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామమాజీ ఉపసర్పంచ్ హరి కిరణ్ (బంగారు) దశదిన కార్యక్రమం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు కిసాన్ సెల్ అధ్యక్షులు దుంపా వెంకటేశ్వర రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవి, మండల నాయకులు కర్నాటి రామారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, అల్లాడి గోపాలరావు, కోట దేవిద్, పుట్ట పుల్లారావు వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు మద్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి విజయ సంకల్పయాత్ర విజయవంతం చెయ్యండి

**కార్యకర్తలకు పిలుపునిచ్చిన కిసాన్ మోర్చ రాష్ట అధ్యక్షులు కొండపల్లి శ్రీదర్ రెడ్డి**

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ విజయ సంకల్ప యాత్రలకు సిద్ధమైంది. మెజార్టీ ఎంపీ సీట్లు గెలువడమే లక్ష్యంగా బీజేపీ సంకల్ప యాత్రలకు శ్రీకారం చుట్టింది, వీలైనన్ని ఎక్కువ సీట్లను సాడించబోతున్నదని కిసాన్ మోర్చ రాష్ట అధ్యక్షులు విజయ సంకల్ప యాత్ర సమన్వయ కర్త కొండపల్లి శ్రీదర్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో యాత్రకు సంబంధించిన ప్రచార గోడ పత్రికలు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా 17 లోక్ సభ నియోజకవర్గాల లో నిర్వహిస్తున్న తెలంగాణ బిజెపి విజయ సంకల్ప యాత్ర నేపథ్యంలో ఖమ్మం పార్లమెంట్ పరిధి ,ఉమ్మడి ఖమ్మం జిల్లా లోఈ నెల 25న మొదలై 26న మధిర అసెంబ్లీ లో ప్రవేశించి యాత్ర కొనసాగుతున్న సందర్భంగా మధిర అర్బన్ లోప్రధాన కుడల్లో ర్యాలీ తో అంబేద్కర్ సర్కిల్ నందు బహిరంగ సభ





నిర్వహించుటకు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు ప్రజా దీవెనలతో ప్రధాని నరేంద్రమోడి నాయకత్వాలో అన్నివర్గాల ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, దేశ అభివృద్దే లక్ష్యంగా ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలతో దేశంలో అనేక రంగాలలో అభివృద్ధి సాధిస్తున్న క్రమంలో బిజెపి కి మద్దతుగా ప్రజలందరూ కలిసి రావాలని శ్రీదర్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయి అని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసగిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు, రానున్న రోజులలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణలో బీజేపీ అధికారం వొస్తుందన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే బిజెపి ని బలపర్చలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు రాష్ట్ర కిసాన్ మొర్చా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాలరెడ్డి , గుగులోత్ నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేశ్, మండల అధ్యక్షలు గుండా చంద్రశేఖర్ రెడ్డి, బొనకల్లు మండల అధ్యక్షలు అప్పారావు, చింతకాని మండల అధ్యక్షులు ఆలస్యం వీర ప్రసాద్ , సికిందర్,ముదిగొండ నాయకులు అల్లిక శ్రీకాంత్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, నియోజకవర్గ కన్వీనర్ రామ యోగేశ్వరవు, పట్టణ కార్యదర్శ పగడాల నాగేంద్రబాబు, తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# తొలి రోజు ఏడు నామినేషన్ల దాఖలు..!

**ఏకగ్రీవం కోసం సంఘం సభ్యులు కసరత్తు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని బైరవునిపల్లి శ్రీ మురళీకృష్ణ గొర్రెల పెంపకందారుల పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలకు సంబంధించి గురువారం నామినేషన్ల ను స్వీకరించారు.స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారి,అసిస్టెంట్ రిజిస్ట్రార్ సి.హెచ్. రవికుమార్ పోటీ చేసే వారి నుంచి నామినేషన్ల ను స్వీకరించారు.తొలి రోజు ఏడుగురు నామినేషన్ల ను వేశారు.సొసైటీ లో ఏడు డైరెక్టర్ల కు గాను ఎన్నికలు నిర్వహించనున్నారు. జనరల్ స్థానాలు ఐదుగురు,మహిళ స్థానాలు రెండు కు ఎన్నికలు నిర్వహించనున్నారు.ఇందు కోసం సొసైటీ సభ్యులు మల్లేబోయిన ఉపేందర్, కనకబండి కనకనాగరాజు, బాలిన కృష్ణంరాజు,నూక వెంకటేశ్వరరావు,చల్లా కృష్ణ,పొదిల గురులక్ష్మి, బొమ్మ కృష్ణవేణి లు నామినేషన్ల ను ఎన్నికల అధికారి కి అందించారు. సొసైటీ లో ఎన్నికలు నిర్వహించకుండా ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సొసైటీ సభ్యులు కసరత్తు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు సొసైటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## షాధీ - అఖిక వేడుకలల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పెనుపల్లి మండలంలో జరిగిన శుభకార్యాలకు హాజరయ్యారు. పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామం మండల కాంగ్రెస్ నాయకులు షేక్ కరిముల్లా సోదరుడు షేక్ అజం అలీ, మాలిన్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులు షేక్ రీనా, షేక్ షారుక్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీఎం బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్ లో జరిగిన నినాదం పత్రిక విలేఖరి షేక్ బాజీ, కుమారుడు ఇమ్రాన్ ఆసిఫ్, కుమార్తె సుహానాల అఖిక వేడుకలకు డాక్టర్ మట్టా దయానంద హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, అలుగోజు చిన్న స్వామి, గూడూరు మాధవరెడ్డి, పంది వెంకటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గోగినేని రమేష్, వంగా దామోదర్, బాపిరెడ్డి, మేకతోట్టి కాంతయ్య, చిలక బత్తుల చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడువిద్యుత్ సరఫరా బంద్



వైరాసూర్యమేజర్ న్యూస్:వైరా మున్సిపాలిటీ పరిధిలో ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతులు నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది.ప్రజలు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాగలరు.ద్వారా క నగర్, పాత గ్రామ పంచాయతీ రోడ్డు, హనుమాన్ బాజర్,బిసి కాలనీ,ఎక్సైజ్ ఆఫీస్,పాత తండా,శాంతి నగర్,టిచ్చర్స్ కాలనీ, అయ్యప్ప స్వామి ఆలయం,వైష్ణవి ఫ్యాక్టరీప్రాంతాలలో విద్యుత్ మరమ్మతులు నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది. కావునావిద్యుత్ వినియోగదారులు సహకరించాలని సిబ్బంది తెలిపారు.

# జాతీయ రహదారి వెంబడి సమస్యల నిలయం

**-వెలగని వీధి దీపాలు... జాతీయ రహదారిపై డ్రైనేజీ కోసం తీసిన గుంటల్లో పంచాయతీ చెత్త**
**- నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు**
**-ప్రమాదాలకు గురవుతున్న పాదాచారులు వాహనదారులు**





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి అయినా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న ఏలాంటి స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు వివరాల్లోకి వెళితే లక్ష్మీదేవిపల్లి పంచాయతీ బావొచ్చి సెంటర్ నుండి పాత పోలీస్ స్టేషన్ వరకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హంగు ఆర్భాటాలతో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ మున్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ఎలక్షన్ల ముందు హడావుడిగా ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ ఎలక్షన్లు అయిపోయిన దగ్గర నుంచి వెలగడం మానేశాయి. దీనిపై పలువురు అధికారుల దృష్టికి తీసుకుపోయిన గాని ఎలాంటి స్పందన లేదు కొన్ని రోజుల నుంచి మేడారం జాతరకు కొన్ని వందల సంఖ్యలో వాహనాలు వెళుతూ ఉండటంతో ఎఫ్సిఐ గోడౌన్ పక్క సందులో నుంచి వాహనాలు రాంగ్ రూట్లో వస్తూ ఉండటంతో చీకట్లోఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి . ఎలాంటి ప్రాణాపాయ ప్రమాదాలు జరగకముందే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా అధికారులను మండల ప్రజలు కోరుకుంటున్నారు.

**-జాతీయ రహదారి వెంబడి డ్రైనేజీ కోసం తీసిన గుంటల్లో పంచాయతీ చెత్త**

ప్రశాంతినగర్ గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి వెంబడి డ్రైనేజీ కోసం తీసిన గుంటల్లో పలువురు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆ గుంటను మూసేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పంచాయతీ అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ గుంటల్లో మట్టిని పోయకుండా పంచాయితీలో సేకరించిన చెత్తను తీసుకువచ్చి ఆ గుంటలలో పోయటంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వందలాది మంది తిరిగే జాతీయ రహదారిపై ఇలా చెత్త వేయడం వల్ల ఎవరైనా వాహనదారులు అటువైపు వెళితే దిగబడి భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఏలాంటి ప్రమాదాలు జరగకముందే ముద్దొస్తు చర్యల్లో భాగంగా అందులో గ్రావెల్ మట్టిని పోయాల్సిందిగా మండల అధికారులను జిల్లా అధికారులను మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## పల్లె దవాఖానాను పరిశీలించిన ఎన్క్యూఏఎస్ బృందం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

లంకపల్లి అయుష్మాన్ భరత్ ఆరోగ్య మందిర్ (హెచ్ డబ్ల్యూసి) నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ బృందం పరిశీలించారు. జాతీయ నాణ్యత ప్రమాణాలు తనిఖీ బృంద సభ్యులు డాక్టర్ ప్రహల్లాద గుంజల్, డాక్టర్ రాజేష్ అరోక్స్ లు లంకపల్లి పల్లేదవాఖానలో అందించే ముఖ్యమైన 7 విభాగాలు.. గర్భిణిలకు, చిన్న పిల్లలకు, అందించే వైద్య సేవలు కుటుంబ నియంత్రణ, యుక్త వయసు పిల్లలకు అందించ వలసిన సేవలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు, రక్త పరీక్షలు వాటి నివేదికలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఔషధాలు వాటి లభ్యత గూర్చి రోగులకు అందుతున్న చికిత్స యొక్క నాణ్యత వివరాలను తనిఖీ చేశారు. హాస్పిటల్ భవనం అందుబాటులో ఉండవలసిన పరికరాలు వాటి యొక్క పనితీరు పాటించ వలసిన శుభ్రత ప్రమాణాలు సిబ్బంది పనితీరు పాటించవలసిన భాధ్యతలు,14 జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రికార్డులు, రిజిస్టర్ లు క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్క్యూఏఎస్ బృందం చెక్ లిస్ట్ ఆధారంగా అన్ని విషయాలను పరిశీలించి క్రోడీకరించి కేంద్రానికి నివేదికను సమర్పనించనున్నారు.ఈ కార్యక్రమం కల్లూరు డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సీతారాం పర్యవేక్షణలో లంకాసాగర్ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సౌమ్య, ఎం ఎల్ హెచ్ పి అలెక్య , క్వాలిటీ మేనేజర్ ఉపేందర్, బయో మెడికల్ ఇంజినీర్ ఇస్లావత్ రెడ్డి, సి హెచ్ ఓ కళావతి, హెచ్ఈఓ శ్రీనివాస్, హెచ్ ఎస్ ప్రకాశ రావు, నాగేశ్వర రావు, పొట్టెమ్మ, నిర్మల కుమారి, యల్టీ కిరణ్, శ్రీనివాస్, ఫార్మాసిస్ట్ కృష్ణవేణి హెల్త్ అసిస్టెంట్ రవికుమార్, త్రివేణి, నాగమణి, రాణి, సౌజన్య , పుల్లమ్మ త్రివేణి , ప్రతిభ, శిరీష లంకపల్లి పల్లేదవాఖానా సిబ్బంది వికిత, కుమారి, ఆశాకార్యకర్త లు పాల్గొన్నారు.

## ప్రభువా నా కోరిక తీర్చావయ్యా

**- మట్టా అభిమాని బీరవల్లి మాధవ్**







**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (22) :** సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ కుమార్ ల విజయాన్ని కాంక్షిస్తూ, ముక్కులను తీర్చుకున్న అభిమాని బీరవల్లి మాధవ్. గురువారం మండల పరిధిలోని కప్పల బంధం గ్రామ పంచాయతీకి చెందిన బీరవల్లి మాధవ్ 2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో ప్రస్తుత సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ లు విజయాన్ని కాంక్షిస్తూ ,పశ్చిమగోదావరి జిల్లాలోని గౌరీపట్నం నిర్మలగిరి మేరీ మాత పుణ్యక్షేత్రాన్ని ఆయన దర్శించుకొని సుమారు 176 మెట్లను మోకాళ్ళతో ఎక్కుతానని మొక్కుకున్న తన కలయిక నెరవేరిన నే పథ్యంలో మొక్కును కుటుంబ సతీ సమేతంగా వెళ్లి తీర్చుకున్నారు, అయినవారు, తోబుట్టువులు, బంధువులు ,వారే కాక డాక్టర్ మట్ట కుటుంబంపై అభిమానంతో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి విజయాన్ని కట్టించి తన వంతుగా కప్పల బంధం గ్రామ పంచాయతీలోనూ మండలం లోని చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న తన కుటుంబీకులు స్నేహితులు ప్రైవేటు ఉద్యోగస్తులు వివిధ కాలేజీలకు చెందిన ప్రిన్సిపా ల్తో తనకున్న అవినాభావ సంబంధాన్ని ఓటు రూపా న మట్టారాగమయి కి ఓటు వేయాలని తను స్వయంగావారి వద్దకు వెళ్లి ఆకాంక్షించి మట్టా విజయం కోసం ఎనలేని కృషి చేసిన వ్యక్తి బీరవల్లి మాధవ్ .తన మొక్కను ఈ విధంగా తీర్చుకొని తన అభిమానాన్ని చాటుకోవటం ఎంతో గొప్ప విషయమని మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మండలంలోని పలు గ్రామాల ప్రజలు స్నేహితులు, మాధవను అభినందించారు. ఎవరు ఊహించలేని ,సాహసాన్ని తన సొంత కుటుంబానికి కాకుండా ఎమ్మెల్యే విజయానికై తాను కోరిన తీర్చిన నిర్మలగిరి మేరీమాతకు కృతజ్ఞతా భావంగా మొక్కు చెల్లించుకోవడం పలువురికి ఆదర్శంగా నిలిచాడు . మాధవ్ కప్పల బంధం గ్రామంలోని ప్రతి ఒక్కరు మాధవును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పంట నమోదు...తనిఖీ చేసిన డిఎఓ

**తెగుళ్ల నివారణకు రైతులకు పలు సూచనలు**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయనిర్మల పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో క్రాప్ బుకింగ్ ఎన్యూమెంట్ క్రాఫ్ లో పంట నమోదు కార్యక్రమం ద్వారా పంట నమోదు తనిఖీ చేశారు. రైతులకు వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు పంట పిలకల దశలో పురుగు ఆశిస్తే కార్బాఫ్యూరాన్ 3గ్రా గుళికలను ఎకరాకు10 కేజిలు వెయ్యాలని తెలిపారు. కాండం తొలుచు పురుగు పొట్ట దశలో ఆశిస్తే లీటర్ నీటిలో 0.3 ఎంఎల్ క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 ఎం ఎల్ టెట్రానిలిప్రోల్ అనే పురుగు మందును పిచికారి చేసి నివారించాలని అన్నారు. అలాగే వరి పంటకి అగ్గి తెగులు నివారణ కోసం లీటర్ నీటికి 0.6 గ్రాముల ట్రైసైక్లజోల్ కాని,1.5 ఎం.ఎల్ ఐసోప్రోథియోలిన్ కాని, 2.5 ఎం. ఎల్. కాసుగామైసిన్ మందును పిచికారి చేస్తే అరికట్టవచ్చని సూచించారు. అలాగే యూరియా ను దఫ దఫాలుగా నిర్ణీత మోతాదు లో వాడాలని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రసాద్ రాజు, లంకపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కుమారి షర్మిద, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఐదు నెలల జీతం మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన అర్చకులు.

**ఖమ్మం సూర్య బ్యూరో**

ధూప దీప నివేదన పథకంలో భాగంగా అర్చకులకు ఐదు నెలల జీతం ను ప్రభుత్వం మంజూరు చేయడం పట్ల ఖమ్మం ఉమ్మడి జిల్లాల అర్చకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి,జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటుగా కొండా సురేఖకు అర్చకులు కృతజ్ఞతలు తెలియజేశారు.దేవాదాయశాఖ ఆఫీస్ లో స్వీట్లు పంపిణీ చేసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకుల సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ,కార్యదర్శి భార్గవ చార్యులు,కన్వీనర్ వజ్జల ప్రసాద్ శర్మ,ఉపాధ్యక్షులు ఇంగువ పూర్ణ నంద శర్మ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధ ఆశ్రమంలో కవల సోదరుల జన్మదిన వేడుకలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:**

అంతర్జాతీయ కవలల దినోత్సవం (ట్విన్స్ డే) నాడు జన్మించిన కవల సోదరులు, మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గుడిమెట్ల వెంకట రోహన్, గుడిమెట్ల వెంకట రోషన్ పుట్టినరోజు వేడుకలను వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. గురువారం వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రమంలోని వృద్దులకు అన్నదానం నిర్వహించారు. అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వృద్ధులను గౌరవించటం, ఆదరించడం నేర్పాలని సూచించారు. సామాజిక బాధ్యతతో సేవా గుణం కలిగి ఉండాలని, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని, నిరాశ్రయులైన వృద్దులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, గొల్లపూడి వృద్దుల విశ్వాస వసతి గృహము ఇంచార్జ్ కే.విజయ కుమారి, దమయంతమ్మ, మంగమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే పార్లమెంటు ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలను మార్చేవి

**అత్యధిక పార్లమెంటు స్థానాలు గెలిచేందుకే రథయాత్ర**
**ఈ నెల 25 నుంచి పది నియోజకవర్గాల్లో రథయాత్ర**
**భద్రాచలం నుంచి రథయాత్ర ప్రారంభం**
**విలేకరుల సమావేశంలో మహబూబాద్ ,వరంగల్ పార్లమెంటు క్లస్టర్ ఇన్చార్జి మార్తినేని ధర్మారావు**



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) రాబోయే పార్లమెంట్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయనున్నాయని మహబూబాద్ వరంగల్ పార్లమెంట్ క్లస్టర్ ఇంచార్జ్ బిజెపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే మార్థినేని ధర్మారావు పేర్కొన్నారు గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలోజిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో17 పార్లమెంట్ స్థానాలకు అత్యధిక స్థానాలు గెలిపించుకునేందుకు చేపట్టిన రథయాత్ర చేపట్టినట్లు తెలిపారు.బీజేపీ పార్టీ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చనుందనీ,త్రిపుర రాష్ట్రం లో ఏకఛత్రాధిపత్యాన్ని మార్చి రెండవసారి బిజెపి అధికార పగ్గాలు చేపట్టిందనీ తెలిపారు.కుటుంబ రాజకీయాన్ని సమాధి కట్టేందుకు ప్రజలు చైతన్యవంతులయ్యారని, బిజెపి పార్టీ అధికారంలో ఉండాలని అన్ని వర్గాలు కోరుకుంటున్నాయని తెలిపారు.తెలంగాణలో కుటుంబ పాలన పీడ వదిలిందని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ వైపు చూస్తున్నారని విమర్శించారు. కర్ణాటక,తెలంగాణ రెండు రాష్ట్రాలు కనిపిస్తున్నాయన్నారు. గరీబ్ కు పేదరికంలో నెట్టేందుకు కర్ణాటక చూస్తోందనీ విమర్శించారు. కాంగ్రెస్,టిఆర్ఎస్ నాటకాలు అడుతున్నాయని, టిఆర్ఎస్ ఒక్క స్థానం వైపు చూస్తుంటే,కాంగ్రెస్ నాలుగు స్థానాలకు ప్రోత్సహిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రం లో10 సీట్లు కైవసం చేసుకుంటామన్నారుకేంద్ర ప్రభుత్వ స్కీమ్స్ ప్రజలకు చేరువయ్యాయన్నారు.త్రీబుల్ ఆర్,నేషనల్ హైవే రహదారుల అభివృద్ధి ఖమ్మం జిల్లాలో భాగస్వామ్యం అయ్యిందన్నారు.జిల్లాలో రైతాంగం పండించే మిర్చి,పత్తి కి బీజేపీ గిట్టుబాటు ధర కల్పించేందుకు ముందుకెళ్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికలో ప్రజలు విశ్వాసం చూపనున్నారనీ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.బీజేపీ గ్రాఫ్ పెరుగుతోందనీ, ఈనెల 25 నుంచి 10 నియోజకవర్గాల లో భద్రాచలం నుంచి రథయాత్ర ప్రారంభం. కానుందని తెలిపారుకార్నర్ మీటింగ్ జరగనుందని,చత్తీస్ ఘడ్ సీఎం విష్ణదేవ్ సాహ్ రానున్నారని తెలిపారు. గిరిజనుల ఓట్లతో పక్క రాష్ట్రంలో అత్యధిక స్థానాలను గెలుచుకుందన్నారు. వచ్చేనెల 2 వరకు రథయాత్ర సాగనుందని తెలిపారు. ప్రతి రోజు మూడు అసెంబ్లీలో యాత్ర జరగనుందని,భద్రాచలం నుంచిప్రారంభం కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,బైరెడ్డి ప్రభాకర రెడ్డి,సన్నే ఉదయ్ ప్రతాప్ ,గెంటెల విద్యాసాగర్ యాత్ర క్లస్టర్ కో ఇంచార్జ్ చాడా శ్రీనివాస్ రెడ్డి ,ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు,మంద సరస్వతి,శ్యామ్ రాథోడ్ నున్న రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# పంట కాలువ నా...! మురికి కాలువ నా...!

**డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న పంట కాలువ...**
**మురికి కూపంలా మారుతున్న వైనం...**
**దుర్గంధం భరించలేకపోతున్న ప్రజలు, ప్రయాణికులు...**
**పట్టించుకోని ఎన్ ఎస్ సీ అధికారులు..**





.బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని ఖమ్మం బస్టాండ్ సెంటర్ వద్ద కూడలి ప్రాంతంలో ఎన్ఎస్పీ నారాయణపురం మైనర్ కాలువ రోజురోజుకీ మురికి కూపంలా మారుతోంది. పంటకాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి కంపు కొడుతోంది. పంట కాలువలో సాగునీరు వెళ్లకుండా కొంతమంది వ్యాపారులు, నివాస గృహాల వారు చెత్తాచెదారం వేయడంతో పంట కాలువలో చెత్త పేరుకుపోయి డంపింగ్ యార్డ్ లా మారింది. చెత్తాచెదారానికి తోడు కాలువలో మురుగునీరు చేరడంతో దోమల దాడితో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మురుగునీటి వలన పగలు, రాత్రి అనే తేడా లేకుండా దోమలు కుడుతున్నాయని దీంతో అనారోగ్యం పాలవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతలు పంటలకు వాడే సాగునీటి కాలువలో చెత్తాచెదారం పేరుకొని పోయి ఉండటంతో రైతన్నలు రానున్న కాలంలో పంటలకు సాగునీరు ఏ విధంగా నారాయణపురం మైనర్ క్రింది వరకు చేరుతుందని, ప్రతి సంవత్సరం ఇదే సమస్య ఉత్పన్నం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే బోనకల్ బస్టాండ్ ప్రాంతానికి పక్కనే పంట కాలువ నుండి దుర్గంధం వెదజల్లుతున్న ఇదే కాలువ పక్కన ప్రధాన రహదారి గుండా మండలంలోని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వాహనాలపై వెళ్తున్న ఇటు వైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం అని రైతన్నలు అగ్రహిస్తున్నారు. పంటలు పండించుకునే సాగునీటి కాల్వలో నివాస ప్రాంతాలవారు, పలువురు వ్యాపారులు చెత్తాచెదారం వేస్తున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని రైతుల ప్రశ్నిస్తున్నారు. పంట కాల్వలో చెత్తాచెదారాలు మురికి నీరుని మళ్ళించడం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా పంట కాలువను కంపు కంపు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎన్ఎస్పి అధికారులు చర్యలు తీసుకుని, పారిశుధ్య సమస్య తలెత్తకుండా పంటకాల్వను కాపాడి అన్నదాతలకు సాగునీటి అందించేందుకు ఉపయోగపడే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## రైతులపై కేంద్ర ప్రభుత్వ పోలీస్ కాల్పులను అమానుషం..

**జిల్లా కార్యదర్శి వై ప్రకాష్**




సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి22)మండలం మాదారం గోవిందతండా మిర్చి రైతుల కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ బిజెపి కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గతంలో కరోనా కాలంలో 750 మంది అమరుల సాక్షిగా కోటి 20 లక్షల మంది రైతుల సమక్షంలో ఢిల్లీ రైతులకు కేంద్రం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకుంటానని,అలాగే రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తానని ఎంఎస్పి పంటల గిట్టుబాటు ధర చట్టాన్ని అమలు చేస్తానని కార్మికుల నాలుగు లేబర్ కోడెలను వెనక్కు తీసుకుంటానని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి తిరిగి వాటిని దొడ్డిదారిన అమలు చేస్తున్నాడని ఇచ్చిన మాటను హామీలను అమలు చేయాలని శాంతియుతంగా పంజాబ్ హర్యానా లక్షలాది మంది రైతాంగం నిరసనలు వ్యక్తం చేస్తుంటే రైతులపై ఉక్కు పాదం మోపి పాషవికంగా లాఠీ చార్జీలు చేయడం టి ఆర్ గ్యాస్ వదలటం రబ్బరు బుల్లెట్లతో కాల్పులు జరపటం మూలంగా వందలాదిమంది గాయపడి 24 ఏండ్ల యువరైతు మరణించినాడని దీనంతటికీ కేంద్రంలో ఉన్న మోడీ బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని కాల్పులకు బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలని బాధ్యులైన పోలీసు అధికారులను ఉద్యోగాల నుండి తొలగించాలని మరణించిన రైతు కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు బిజెపి ఫాసిస్టు చర్యలను అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించి సంయుక్త మోర్చా ఎస్కేయం ఇచ్చిన పిలుపులలో భాగస్వాములు కావాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఏఐకే ఎమ్మెస్ మండల నాయకులు కావేటి నాగేశ్వరరావు బి వీర డబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి వీరు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీని కలిసిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం రూరల్ సత్యనారాయణపురంలో ఏసీపి కార్యాలయంలో ఏసీపీగా బాధ్యతలు వహించిన తిరుపతిరెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ రూరల్ మండల నాయకులు వెంపటి రవి ఎదులపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు వేమన శ్రీను మరియు కోక్కు రాజు తదితరులు పాల్గొన్నారు..

# కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

## కాపాడిన వైరా పోలీసులు









వైరా సూర్య (మేజర్ న్యూస్) ఖమ్మం జిల్లా వైరా లో కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన వైరాలో జరిగింది

వైరా మున్సిపాలిటీలోని 15వ వార్డు దిద్దుపూడి కు చెందిన సామినేని సౌజన్య వైరా కు చెందిన సామినేని వంశీ ఇద్దరు ప్రేమ వివాహం చేసుకున్నారు .గత నాలుగు సంవత్సరాల నుండి కుటుంబ కలహాలతో విసుకు చెందిన సౌజన్య గురువారం వైరా రిజర్వాయర్ వద్ద సెల్ ఫోను, స్కూటీ తాళం చెప్పులు విడిచి రిజర్వాయర్ లో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది దూకిన వెంటనే . ఆమె మనసు మార్చుకొని కాపాడండి కాపాడండి అంటూ అరవటంతో అటుగా వెళుతున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటా హుటిన వైరా ఎస్సై పోలీసులు తాడుతో ఆమెను కాపాడారు అనంతరం ఆమెను స్థానిక హాస్పటల్లో చికిత్స చేయించారు సౌజన్యకు ఒక నాలుగేళ్ల పాప కలదు సంఘటనపై వైరా పోలీసులు కేసు నమోదు చేశారు.

# బిఆర్ఎస్ కి భారీ షాక్

**కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ కార్పొరేటర్లు**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ లతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ప్రజల గౌరవాన్ని కాపాడే విధంగా పని చేస్తాను.**



ఖమ్మం సూర్య బ్యూరో ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా పని చేస్తానని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ మరియు చేనేత శాఖ ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.గురువారం ఖమ్మం నగరంలోని విడిఓఎస్ కాలనిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత బిఆర్ఎస్ పార్టీకి చెందిన 21,39,44,50 వ డివిజన్ లకు చెందిన కార్పొరేటర్లు ఆళ్ల నిరీషా రెడ్డి,మడూరి ప్రసాద్,పాలేపు విజయ,రాపర్తి శరత్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యారు.వారికికాంగ్రెస్ పార్టీ సభ్యత్వాన్ని దుర్గాప్రసాద్ అందజేశారు.పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ...ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గెలవాలని...నేను గెలవాలని కార్పొరేటర్లు ఆశించినట్లు చెప్పారు.ప్రజలు ప్రశాంతమైన వాతావరణం, బెదిరింపులు, అవినీతి, దౌర్జన్యం లేని ప్రభుత్వం కావాలని ముక్తకంఠంతో కోరుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో స్వలాభం కొరకు రాజకీయాలు చేశాయని మంత్రి ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఎవరి బెదిరింపులకు లొంగకుండా నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించారని చెప్పారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు జావీద్,పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి,సాధు రమేష్ రెడ్డి కార్పొరేటర్లు ఎల్.సైదులు తదితరులు పాల్గొన్నారు.




నిర్యాణము

ది. 14-02-2024 బుధవారం రోజున
మా తండ్రిగారైన
శ్రీ కోనా సుబ్బారావు గారు (Rtd. Teacher)
స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
ది. 22-02-2024 గురువారం నిత్యకర్మ కార్యక్రమము
ది. 23-02-2024 శుక్రవారం దశాహం, దర్భోదకాలు, తిలోదకాలు.
ది. 24-02-2024 శనివారం షోడశం, సపిండీకరణం, మాసికం, ఇష్టబంతి, ఆశీర్వచనం.
మా స్వగృహము, బనిగండ్లపాడు గ్రా॥, ఎర్రుపాలెం మం॥, ఖమ్మం జిల్లా నందు జరుగును. కావున తెలియజేయనైనది.
ఇట్లు, కుమారులు
కోనా సుందరరామయ్య, కోనా శ్రీనివాసరావు, కోనా చంద్రశేఖర్ అడ్వకేట్, ఖమ్మం, కోనా రమేష్.
సెల్ : 9640854179

కీ.శే. కోనా సుబ్బారావు గారు (Rtd. Teacher)


# మరమత్తులు నిమిత్తం సబ్ స్టేషన్ లో విద్యుత్ అంతరాయం

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్..**

ఎర్రుపాలెం సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు చేస్తున్నందువల్ల ఎర్రుపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని ఎర్రుపాలెం, పెద్ద గోపవరం, మీనవోలు, రేమిడిచర్ల మరియు జమలాపురం ఫీడర్లు పరిధిలోని గ్రామాలకు అదేవిధంగా వెంకటాపురం సబ్ స్టేషన్ పరిధిలోని వెంకటాపురం, నారాయణపురం, నరసింహపురం ఫీడర్ల పరిధిలో అన్ని గ్రామాలకు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎర్రుపాలెం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ జి. అనూష తెలియజేస్తున్నారు.

# ఐజెయు నేత రాంనారాయణను పరామర్శించిన మందా కృష్ణ మాదిగ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఇటీవల బైపాస్ సర్జరి చేయించుకోని కోలుకుంటున్న టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనానారాయణను ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ పరామర్శించారు. ఖమ్మం నగరంలో రాపర్తినగర్ జర్నలిస్ట్ కాలనీలోగల రాంనారాయణ నివాసానికి విచ్చేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కృషిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, నగర కమిటి కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, నాయకులు పురుషోత్తం, కళ్యాణ్, కే.వి. , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాక్యాధారంతో కట్టబడని మందిరాలు నిర్జీవమైనవి



ప్రొఫెసర్, డాక్టర్ ఎస్. జాన్ రాజ్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):వాక్యాధారంతో కట్టబడని మందిరాలు నిర్జీవమైనవని, అటువంటి మందిరాల్లో అపవాది బోధ, ఆచారాలు, పండుగలు, దినాలు ఉంటాయని నెల్లూరు కు చెందిన ఎసిటిసి బైబిల్ కళాశాల డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. జాన్ రాజ్ అన్నారు. ఖమ్మం యావే సమాజ ప్రార్థనా మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అధ్యక్షతన రమణగుట్టలో గురువారం యావే సమాజ ప్రార్థన మందిర 8వ వార్షికోత్సవం ఘనంగా జరిగినది. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. జాన్ రాజ్ బైబిల్ ను బోధిస్తూ యాషువ మెస్సీయ ను అనుసరించేవారు, పరమతండ్రి ప్రవక్తలతో మాట్లాడిన పవిత్రమైన హిబ్రూ భాషనే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. హీబ్రూ భాష నుండి ఇతర భాషల్లోకి తర్జుమా చేయు క్రమంలో అనేక దోషాలు దొర్లాయని అన్నారు. 'హల్లెలూయ' అనే పదాన్ని తొలగించి 'ప్రైస్ ది లార్డ్' అనే పదాన్ని ఆంగ్లంలోకి తప్పుగా తర్జుమా చేశారన్నారు. 'ఆదోనై' అనే పదాన్ని తొలగించి దాని స్థానంలో 'ప్రభువు, 'లార్డ్' అని తప్పుగా తర్జుమా చేశారన్నారు. అదేవిధంగా పేర్లను కూడా సృష్టికర్తయైన 'యావే' పేరును యెహొవా, జహొవాగా, 'యాషువ' అనే రక్షకుని పేరు యేసు, జీసస్, ఈసా అని ఇతర భాషల్లోకి తప్పుగా అనువదించి ఆచరించేటట్టు చేస్తున్నారని, ఇది వాక్య విరుద్ధం అన్నారు. వాక్య సంబంధమైన ప్రవక్తలు అపోస్తులలు, యాషువ మెస్సీయ, శిష్యులు ఆచరించిన పస్కా, పెంతుకోస్తు, పర్ణశాలల వంటి తదితర పండుగలను తిరస్కరించి అన్య సంబంధమైన, బైబిల్ ఆధారంలేని, బబులోను పండుగలైన క్రిస్మస్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, జనవరి అను వాటిని ఆచరిస్తూ, ఆచరింపజేస్తున్నారని వారికి పరలోకరాజ్యం లేదని, లేఖానుసారంగా వచ్చే పండుగలను ఆచరించే వారికే నిత్య రాజ్యమని ఆయన హెచ్చరించారు. ఏదైనా సందేహాలుంటే పూర్తి వివరాలకు 9989841107, 9949988217 ఈ నెంబర్లను సంప్రదించాలని అన్నారు. ముందుగా చేసిన ప్రార్థనలు, విశ్వాసులు పాడిన పాటలు ఎంతో అలరించాయి. అనంతరం బైబిల్ క్విజ్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ రత్నబాబు, ప్రసాద్ జి, స్టీఫెన్ పాల్, సువార్త సహకారులు బొజ్జ వివేక్, మోదుగు మోషే, రూప్లాల్, బాసిపంగు ప్రసాద్, ఆంబోజి జీవరత్నం, పాలడుగు జీవన్, కొరకొప్పుల డేవిడ్, పాలడుగు అనిత, పావని, సునీత, సుజాత, స్వరూప, కళమ్మ, రూతు, రిబ్కా, ఎస్తేరు, సౌమ్య, సుధాతో పాటు ఖమ్మం, వరంగల్, పైనంపల్లి, రాంపురం నుండి వచ్చిన విశ్వాసులు పాల్గొన్నారు.

# రైతులపై లాఠీ చార్జీలు పోలీసు కాల్పులను ఖండించండి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**–బిజెపి మతతత్వ కేంద్ర ప్రభుత్వం రైతులపై కాల్పులను లాఠీచార్జి, కాల్పులను సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్ , సంయుక్త కిసాన్ మోర్చా ఖండించింది. టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి మాట్లాడుతూ ఈ నెల 20న సాయంత్రం హర్యానా పంజాబ్ సరిహద్దుల్లో బిజెపి పాసిస్తూ ప్రభుత్వ పోలీసులు జరిపిన కాల్పుల్లో 24 సంవత్సరాల యువకుడు శుభకరన్ సింగ్ మరణించాదన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పోలీసులను వెంటనే హత్య నేరం కింద కేసు నమోదు చేసి కాల్పుల ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని, మూడు వ్యవసాయ సాగు చట్టాలను ఉప సహరించుకోవాలని, కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని, రైతాంగ పోరాటంలో మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఎస్కేఎం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కె వెంకటేశ్వర్లు. సిపిఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్ మండల కార్యదర్శి. ధర్మపురి వీర బ్రహ్మాచారి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు జరుపుల సుందర్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ. రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు బానోత్ ఉక్లా, సిపిఐ మండల కార్యదర్శి జి రామ్ చందర్, సిపిఎం మండల కార్యదర్శి నరసింహ రావు, కడుదుల వీరన్న. సీపీఐఎమ్మెల్యే న్యూడోమోక్రసీ నాయకులు జి రామచందర్, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్ మండల నాయకులు బి లింగ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3 నుంచి పల్స్ పోలియో..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మార్చి మూడో తేదీ నుంచి మూడు రోజులు పాటు మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక తెలిపారు. మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం వైద్యాధికారి పల్స్ పోలియోపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో మండలంలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. పిహెచ్సి పరిధిలో రెండు రూట్స్ లో 24 బూతులు ఏర్పాటు చేస్తున్నామని, 2489 పిల్లలకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్మన్నారు. వలస కూలీల ప్రాంతానికి వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. పీహెచ్సీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం 100 శాతం పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూలమ్మ, కృష్ణయ్య, ఎస్తర్ రాణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మెచ్చా..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని భీమిని గూడెం పంచాయతీలో జరిగే ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో ఆత్మీయంగా మాట్లాడి కాసేపు సమయం గడిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గ్రామంలో పలు వీధుల్లో నడుస్తూ గ్రామస్తులతో ముచ్చటించారు. గతంలో రోడ్లు మరి అధ్వానంగా ఉండేవని మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మట్టి రోడ్లన్నిటిని సిసి రోడ్లుగా మార్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకం వెంకటేశ్వర్లు సడియం వెంకటేశ్వర్లు, నాగరాజు సున్నం ప్రసాద్, కలం రవి, వంశి, కొరసా చంటి, సత్యనారాయణ, వీరయ్య, ప్రసాద్, మహేష్, సతీష్, తదితరులు ఉన్నారు.

## అవిశ్వాసాన్ని తిప్పికొట్టిన కొత్తగూడెం కౌన్సిలర్లుకు ధన్యవాదాలు–చైర్మన్ కాపు సీతాలక్ష్మీ



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )–కొత్తగూడెం మునిసిపల్ చైర్మన్ గా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి నిర్విరామంగా కృషిచేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అత్యంత మెరుగైన ప్రతిభ కనబర్చిన మునిసిపాలిటీగా అవార్డు తీసుకోవడంలో తనదైన పాత్ర పోషించినవ మునిసిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం అనేది అభివృద్ధికి ఆటంకం కలిగించడమే అని ఎన్ని ఎత్తుగడలు వేసిన, ప్రలోభాలకు లోను చేసిన గౌరవ కౌన్సిలర్లు, నిజాయితీకి, అభివృద్ధికే మళ్ళీ పట్టం కట్టారని, 6వార్డు టీఆరెస్ కార్యకర్తలు మునిసిపల్ చైర్మన్ ని శాలువతో సన్మానించి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ చైర్మన్ హయాంలో కొత్తగూడెం పట్టణం మరింత అభివృద్ధి పథంలో సాగిపోయేలా మున్ముందు కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.కాపుసీతాలక్ష్మి వారికి ప్రత్యక్షంగా కృతజ్ఞతలు తెలుపుతూ, సహకరించిన కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. 6వ వార్డు రామవరం ప్రాంత కార్యకర్తలు ఎం డి . మొయినుద్దీన్, ఎండి . సెమివుద్దీన్, ఎస్కె . షబ్బీర్, ఎస్కె . షరీఫ్, వజ్జల శ్రీహరి, మధు, వేణు పాల్గొన్నారు.

# మేడారం వెళ్లే భక్తులకు పొంగులేటి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం జాతరకు కొత్తగూడెం నుండి వెళ్తున్న భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యూత్ సభ్యులు రెండో రోజు కూడ భోజనాలను ఏర్పాటు చేసారు. రెండేళ్లకు ఓసారి జరిగే ఈ జాతరలో సమ్మక్క సారక్క లను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకోవడానికి వెళ్తున్న భక్తుల కోసం, వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆర్టీసీ సిబ్బందికి అన్నదానం చేయడం తమ అదృష్టమన్నారు. సమ్మక్క సారక్క ల దీవెనలతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరులు ప్రసాద్ రెడ్డి కి ఖమ్మం ఎంపి టికెట్ దక్కాలని ఆకాంక్షించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు ఆకునూరి కనకరాజు, ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వర బాబు, లక్ష్మీదేవిపల్లి ఎంపీటీసీ భద్రమ్మ, మాజీ సర్పంచ్ భావసింగ్, తాండ్ర నాగబాబు, నాగారం చారి, మాజీ ఎంపీటీసీ దేవరగట్ల శీను, రేగళ్ల భద్రయ్య, దేవరగట్ల ప్రసాద్, బొల్లం రామయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గరాశి సమ్మయ్య, ఇజ్జగాని రవి గౌడ్, అప్పారావు, తాళ్ళూరి సత్యనారాయణ, కాంట్రాక్టర్ మహేష్, ఖమర్ బాయ్, వెంకట్, ఎంఎస్ రెడ్డి, యూత్ నాయకులు ఈర్ల శ్యాం, జక్కపల్లి ప్రసాద్ బాబు, దుర్గరాశి సతీష్, నిరంజన్ రెడ్డి, టాటూ నవీన్, పండు, గోపి, ప్రవీణ్, సందీప్, జగదీష్, విద్యాసాగర్, సునీల్, నవీన్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి, రాజలక్ష్మి, రమాదేవి కార్యకర్తలు, అభిమానులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మార్చి మొదటి వారంలో దమ్ము పేట కోర్టు ఓపి నింగ్..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– జిల్లా పరిధిలోని ఇల్లందు నుండి దమ్మపేటకు మార్చబడిన జ్యూడిషల్ కోర్టు విధులు మార్చి నెల మొదటి వారంలో ప్రారంభమవుతాయని సమాచారం ఈ క్రమంలోనే ఎన్నికల అనంతరం నూతన ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టు లో విధులు నిర్వహించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది ఈ దిశలోనే వచ్చే నెల మొదటి వారంలో కోర్టు సెషన్స్ పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం .

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి ఘన నివాళి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొళ్ళ ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నిర్వహించే దశదినకర్మలో అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరావు, ఆర్యవైశ్య మండల మాజీ అధ్యక్షులు దోసపాటి రాంబాబు వేరువేరుగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి లేకపోవడం పార్టీకి తీరని లోటు అని, పార్టీలకు అతీతంగా అందరితో ఐక్యమత్యంగా ఉంటూ పలు సలహాలు సూచనలు చేసేవాడని పలువురు పేర్కొన్నారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.



# క్రమశిక్షణాయుత జీవితం కొరకు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరాలి

**-పాఠశాల విద్యార్థులకు పిలుపు నిచ్చిన చీరాగ్ ఫౌండేషన్**




కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం బాబూ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు గురువారం స్కౌట్స్ గైడ్స్ ఉద్యమ స్థాపకులు లాడ్ బెడన్‌పాల్ జన్మదినవేడుకల ను పురస్కరించుకొని ప్రపంచ ఆలోచనా దినంగాలి జరుపుకోవటంలో బాగంగా సర్వమత ప్రార్ధనలు చేసి , ప్రపంచ శాంతి కోసం స్కౌట్స్ %డ% గైడ్స్ విద్యార్దులచే ర్యాలీ ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో చిరాగ్ ఫౌండేషన్ భద్రాద్రి జిల్లా ఛైర్మన్ రిటైర్డ్ ఉపాధ్యాయిని పార్వతీ దేవీ ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడుతూ పాటశాల స్థాయి నుండే క్రమశిక్షణ తో వుండి విద్య ను నేర్చుకోవడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏంతో ఉపయోగం అన్నారు.విధ్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరి సేవా మార్గం లో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యం, శ్రీనివాసరావు మాట్లాడుతు పర్యవర్ణ పరిరక్షణ, జెండర్‌బైసే ,గ్లోబల్ వార్మింగ్ మొదలగుఅంశాలపై ప్రపంచ వ్యాప్తం గా స్కౌట్స్ %డ% గైడ్స్ పాతుపడుతున్నరని పేర్కొన్నారు .స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమిటీ లో శ్రీమతి నీరజ ప్రదానోపాద్యయురాలును జిలా కమీషనర్ (గైడ్) గా ఎన్నుకున్నట్లు తెలిపారు.బెడన్ పాల్ జన్మదినం రోజున స్కౌట్స్ గైడ్స్ యూనిట్లు ను తమ పాఠశాల లో ప్రారంభం చేయటం




ఆనందంగా వుందని ప్రదానోపాద్యాయురాలు నీరజ అన్నారు.జిల్లా అదనపు కమిషనర్ శ్రీమతి రమాదేవి గారు ప్రపంచ ఆలోచనా దినోత్సవం గురించి వివరించారు.ఆరవ తరగతి నుండీ తొమ్మిదవ తరగతి చదువుతున్న మొత్తం 40 మంది విద్యార్థినిలు రెండు యూనిట్లు గా బాబూ క్యాంప్ పాఠశాలలో నేటి నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభం అయినట్లు గా భద్రాద్రి జిల్లా హేడ్ క్వార్టర్స్ కమీషనర్ పాటశాల ఫిజికల్ డైరక్టర్ స్టెల్లా జ్ఞానవతీ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని పాఠశాల హెచ్ ఎం నీరజ ఎగురవేశారు.ఈ సందర్భంగా పార్వతీ, భరత మాత, శ్రీనివాసరావు ల ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమన్ని జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీమతి ఎన్ ,భారతమాత అద్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమం లో పాటశాల ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, సౌందర్య చందర్ రావు, మస్సుడ్ అలీ, జ్యోతి, విజయ, శ్రీదేవి, రాజేశ్వరి, పుష్పారాణి , తిరుపతి ,వేంకటేశ్వర్లు, భీమా తదితరులు పాల్గొన్నారు.

# విద్యా దానానికి మించిన దానం లేదు -హెచ్ ఎం కుమార్



**విద్యను ప్రోత్సహిస్తున్న దాతలకు అభినందనలు**

కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- పేద విద్యార్థుల చదువు కోసం అనేక రకాలుగా సహయ సహకారాలు అందజేస్తు ప్రోత్సహిస్తున్న దాత లక్ష్మీ దుర్గా వస్త్రాలయ అధినేత ప్రసాద్ అభినందనీయులు అని మేదర్ బస్తీ ప్రధాన ఉపాధ్యాయుడు కుమార్ అన్నారు.పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థులకు సాయంత్రం పూట జరుగుతున్న ప్రత్యేక తరగతుల సందర్భంగా వారికి దుర్గా ప్రసాద్ పదిహేను రోజులకు సరిపడా అల్పాహారం అందిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా దానానికి మించిన దానం లేదని అలాంటి విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహాయం సహకారాలు అందిస్తున్న దాతలకు విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రసాద్ మాట్లాడుతూ, దేవుడు మనకు ఇచ్చిన దాంట్లో సాటి వారికి సహాయం చేయటం లో ఆత్మ సంతృప్తి ఉంటుంది అని అన్నారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ నెల రోజులు ప్రణాళిక బద్ధంగా చదివి మంచి పాయింట్స్ తో ఉత్తీర్ణత సాధించాలని , ఇదే మీరు మీ తల్లిదండ్రులకు ఇచ్చే అత్యుత్తమ బహుమానం అన్నారు.దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీచర్స్, వెంకట్ కుమార్, వీరబాబు, విజయలక్ష్మీ, రమేష్, ప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**-పూజా కార్యక్రమాలు నిర్వహించిఅన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం**

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్ )- మండల పరిధిలోని తోగ్గూడెం మినీ మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకుని భక్తులకు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ మణుగూరు, వాసవీ వనితా వైభవం ఆధ్వర్యంలో 21,22,23 తేదీల్లో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని రెండో రోజు సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో చెల్లించుకుంటున్నారు వారికి స్వచ్ఛంద సంస్థలు అన్నదాన కార్యక్రమం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు చేపట్టినందుకు ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు . అనంతరం జాతరకు ఎంతో భక్తి శ్రద్ధలతో వస్తున్న భక్తులకు శు భాకాంక్షలు తెలియచేసారు .



# బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ




కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-భక్తులకు బాసటగా నిలిచి వారి దాహం తీర్చేందుకు తాగునీటి, చల్లని మజ్జిగ అందివ్వాలనే ఆలోచనతో బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం టౌన్ యూత్ అధ్యక్షులు పోతురాజు రవి ముందుకు వచ్చారు. ఆయన ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ లో మేడారం వెళ్తున్న భక్తులకు, ప్రయాణికులకు కొత్తగూడెం బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకోని ఎండల వల్ల భక్తులు ఇబ్బంది పడకూడదని మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమ్మక్క సారక్కల దయతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ టౌన్ కార్యదర్శి ఆనంద్ అగర్వాల్, సందీప్, శ్రావణ్, షారుఖ్, రాకేష్, డీఎం మధు, సునీల్, అలీభాయ్, లోకేశ్, సునిల్, శివ, పవన్, సురేష్, శాంతిరాజ్, డీజే నవీన్, సన్ని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు

మణుగూరు, మండల పరిధిలోని తోగూడెం మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర లో అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై పడిపోయిన బాలికను తక్షణమే ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం గురించి దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డాక్టర్లతో మాట్లాడి ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సురేష్ తమ మానవత్వాన్ని చాటుకున్నారు . సహకరించిన పోలీస్ సిబ్బంది, సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ వారికి కృత్షతలు తెలిపారు .



# బిజెపి ప్రభుత్వం పతనం తప్పదు - రైతు సంఘాలు

## - నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

రైతుల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలు నశించాలి రైతు సంఘాలు గళమెత్తారు. బిజెపి ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. ఢిల్లీలో రైతుల సమస్యల పరిష్కారం కోసం అనేక రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్న రైతుల పట్ల కర్కశ విధానాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని రైతు సంఘాల నేతలు ధ్వజమెత్తారు. రైతుల ఆందోళనలను అణిచివేయడానికి రైతులపై కాల్పులు జరిగిన ఘటనలో ఒక రైతు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఎంతోమంది రైతులు గాయపడ్డారని ఈ ఘటన దేశ రైతాంగానికి దేశ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని రైతు సంఘ నాయకులు విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా గురువారం పెనుబల్లి మండలం వివిఎం బంజర్ రింగ్ సెంటర్ నందు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రైతులకు వ్యతిరేకంగా పనిచేసిన ప్రభుత్వం ఇప్పటివరకు నిలబడలేదని రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి దేశ ప్రజానీకం సిద్ధంగా ఉందని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొమ్మినేని సుధాకర్, గాయం తిరుపతి రావు, వ్యకాసం నాయకులు బీరెల్లి లాజరు, కొప్పుల వెంకటేశ్వరరావు, చిరంజీవి, నల్లమల ప్రతాప్, పొదిల భాస్కర్, తడికమళ్ళ వెంకటేశ్వరరావు, చిల్లిముంత ముత్తారావు, వెంకట నరసయ్య, మిద్దె స్వామి పాల్గొన్నారు.

# ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి పై ఎంపీ నామ ఆరా



ఖమ్మం, ఫిబ్రవరి 22 : సూర్య మేజర్ న్యూస్..

మధిర టీడీపి మహిళా నాయకురాలు మన్నేపల్లి రత్న కుమారి భర్త, రిటైర్డ్ ఏఎస్ఐ ప్రసాద్ గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం - వైరా ప్రధాన రహదారి లో కొణిజర్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు .కాగా గురువారం బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ , ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు రత్నకుమారి కి ఫోన్ చేసి ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసాద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలానే వారి కుమారుడు శరత్ తో కూడా మాట్లాడి ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

# పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల కాల్పులను ఖండించండి...

## -వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో హర్యానా పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కరకషంగా జరిపిన కాల్పులలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభకరన్ సింగ్ మరణించాడు. ఈ నరహంతకు దాడిని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ కాల్పులను నిరసిస్తూ గురువారం కూసుమంచి మండల కేంద్రంలో గురువారం ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసనను తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ.. బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తుంది. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని కూడా డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతుల పండించిన పంటకు ఎం ఎస్ పి అంటే రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని రుణ విమోచన చట్టం తీసుకురావాలని విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిక్ ఉపసంహరించుకోవాలని ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతంగ పోరాటం మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమానుషంగా కాల్పులు చేయడం కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ విధానాలకు నిదర్శనమని, ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ పోరాటం సందర్భంగా మూడు నెలల సాగు చట్టాల ఉపసంహరణకు రైతుల పంటలకు ఎం ఎస్ పి ఇస్తామన్న నరేంద్ర మోడీ రాతపూర్వక హామీని అమలు చెయ్యని కారణంగా తిరిగి ఉద్యమ బాట పట్టిన రైతుల న్యాయమేనా ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి నిర్బంధం ద్వారా అణిచివేత ద్వారా ఉద్యమాన్ని ఆపాలనుకోవడం ఫాసిస్ట్ ఆలోచన తప్ప వేరు కాదని తెలంగాణ రైతు సంఘం పేర్కొన్నది శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పులను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్, హరిలాల్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్, రాష్ట్ర వ్యవసాయ కూలీ సహాయ కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, ప్రజా రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాకుల శివలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, మండల కార్యదర్శి పోటు నాగేశ్వరావు, డివిజన్ నాయకులు మచ్చా నాయక్ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల సమితి సమావేశం




కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

మండల కేంద్రంలో దొండపాటి భవనంలో తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సిపిఐ కొనిజర్ల మండల సమితి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పాల్గొని దేశంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ దేశంలో పేదరికం పెంచి పోషించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రబాబు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ మండల కార్యదర్శి వేములకొండ రమేష్ మండల నాయకులు స్వర్ణ రమేష్, పిట్టల రాంబాబు,పాపగంటి సుదర్శన్ తమ్మనాబోయిన. ముత్తయ్య, తం దు సోమయ్య,తోటపల్లి సీతారాములు, మురళి ,రాజేష్ పాల్గొన్నారు.

# మంచినీళ్ళ బోరు ఏర్పాటు......



చింతకాని సూర్య మేజర్ న్యూస్:- మండల పరిధి లోని రామకృష్ణ పురం గ్రామంలో రానున్న వేసవి కాలం దృశ్య తాగునీటి ఇతర అవతల దృశ్య గ్రామానికి చెందిన కురుగుంట్ల పెద్ద సైదా రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు కురుగుంట్ల రవీందర్ రెడ్డి రామకృష్ణాపురం అంబేద్కర్ నగర్ లో బోరు వేయించడం జరిగింది.

ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామంలో రాబోవు రోజుల్లో అనేక కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సకినాల అంజయ్య సొసైటీ డైరెక్టర్ నరసింహారావు వార్డు మెంబర్ హుస్సేన్ జయరాజు రవీందర్ ఉపేందర్ సురేష్ లాలు రామారావు శివ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన....



చింతకాని సూర్య మేజర్ న్యూస్ :

మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామ ంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లకు గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు లింగం రాంబాబు మాట్లా డుతూ గ్రామం లో భట్టి విక్రమార్క సహ కారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 16 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి సి రోడ్లను మంజూరు చేయించి నందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనుకుల్ల నాగసూరారెడ్డి, లింగం రాధాకృష్ణ, ఇనుకుల్ల బ్రహ్మారెడ్డి, నంబూరు నారాయణ, సిపిఐ నాయకులు మండే కృష్ణయ్య, సిపిఎం వత్సవాయి జానకి రాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం బైపాస్ రోడ్‌లో నూతన భవాని మిస్ బ్రాంచ్ ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరావు

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దానం





సూర్య (మేజర్ న్యూస్): రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆలింగనం చేసుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం మార్చర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వెంపటి ఉపేందర్ నాయకత్వాన అదాలత్ నరేందర్,ఎస్.కే. జానీమియా, తక్కళ్లపల్లి అశోక్,కత్రం శేషగిరి,వీరబోయిన నవీన్,నామాల నర్సింహారావు, ఇనుగుర్తి శంకరాచారి,నూనావత్ కిషన్,మద్దిశెట్టి రాంమూర్తి,అక్కినపల్లి శ్రీకాంత్,గోవింద్ భద్రం, కందుకూరి వెంకట్,వి. దిలీప్,వెంపటి వెంకటేశ్వర్లు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు అందె రవికుమార్ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్త,సినీ నటుడు తల్లెడ వెంకన్న, రాజధాని ల్యాబ్స్ ఎండీ అనపర్తి రాజ్ కుమార్,నటుడు, దర్శకుడు చిలువేరు నవీన్, మణుగూరుకు చెందిన బొంతు నరేష్, సోషలిస్టు విద్యార్థి సంఘం నాయకులు నక్క వెంకటేష్ తదితరులు ఎంపీ వద్దిరాజును శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం నగర నాయీ బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు ఏలేటి వెంకటప్పయ్య,నార్సింగి మునిసిపల్ కౌన్సిలర్ పత్తి ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గోపాల్ గణేష్, ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం నివాసి కారుపోతుల నరేష్, కేసముద్రం మండలం నారాయణపురంకు చెందిన ధరావత్ రవికుమార్ తదితరులు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

## సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): చలో ఢిల్లీ రైతుల కార్యక్రమంలో రైతులపై హర్యానా పోలీసులు కాల్పులు చేయడం, యువ రైతు మృతి పట్ల నిరసిస్తూ గురువారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మను వైరా- మధిర ప్రధాన రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ.. చాలాకాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ల పరిష్కారానికి రైతులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందేన్నారు. కేంద్ర మంత్రుల బృందం తో జరిగిన నాలుగో విడత చర్చలు విఫలం కాగా, రైతులు తన 'ఢిల్లీ చలో' ర్యాలీని తిరిగి చేపట్టడంతో, పంజాబ్, హర్యానా సరిహద్దులైన ఖనౌరీ, శంభు పాయింట్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొందన్నారు. ఖనౌరీలో రైతులపై హర్యానా పోలీసులు విరుచుకుపడ్డారుని, తీవ్రంగా గాయపడిన ముగ్గురు రైతులను స్థానికులు సమీపంలోని రాజేంద్ర ఆసుపత్రికి తరలించారని, అప్పటికే శుభక్కరమ్(21) మృతి చెందాదరన్నారు. పంటలకు మద్దతు ధర కావాలని రైతులు శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని కాల్పులు చేయటం దుర్మార్గమన్నారు. పది సంవత్సరాల మోడీ పాలనలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దేశ వ్యాప్తంగా ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని



ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబించడం చాలా బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. సోమనాథన్ సిఫారస్ ప్రకారం పంటలకు మద్దతు ధర ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు యంగల కరుణాకర్, య%శీ%గల వెంకటమ్మ, సునీత, సుజల మండల రైతు సంఘం నాయకులు తోటపల్లి కోటి, చావా రామకృష్ణ మాతంగి జనార్దన్ రావు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు యంగల ఉజ్వల్ చరణ్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ మారుపేరు మహాలక్ష్మి నివాళ్లు అర్పించిన నాయకులు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సీపీఎం సీనియర్ నాయకురాలు,తెలంగాణ సాయుధపోరాట యోధుడు రాచర్ల జయరామయ్య సతీమణి రాచర్ల మహాలక్ష్మి (82) గురువారం మృతి చెందారు.వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ అమె మృతి చెందారు. తెలంగాణ సాయుధ పోరాట సమయంలో భర్త రాచర్ల జయరామయ్యతో కలిసి అజ్ఞాత దళానికి సహాయ మందించారు. తుది వరకు ఉత్సహంగా సీపీఎం కార్యక్రమాలలో పాల్గని క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారు.మృతదేహాన్ని సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు మద్దెల నాగయ్య,మన్నెం బ్రహ్మయ్య,మాలోత్ రాంకోటి,ఎరిపోతు భద్రయ్య, కొండ వెంకటేశ్వర్లు సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి నివాళ్ల అర్పించారు. ఆదర్శం రాచర్ల మహాలక్ష్మి - సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా సీపీఎం పట్ల అత్యంత విశ్వాస పాత్రురాల్కెన రాచర్ల మహాలక్ష్మి అందరికి ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మహాలక్ష్మి మృతి వార్త తెలుసుకున్న ఆయన మహాలక్ష్మి కుటుంబ సభ్యులతో పోను మాట్లాడి సంతాపం సానుభూతిని తెలిపారు.వయస్సు రీత్య అనారోగ్యంను సైతం లేక చేయక పార్టీ కార్యక్రమాలలు చురుకుగా పాల్గనే వారని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్తను అదరణతో ఫలకరించి ఉత్సహ





పరిచేదన్నారు.మహాలక్ష్మి మరణం ఆమె కుటుంబానికే కాకుండా పార్టీకి, ఈ ప్రాంత ఉద్యమానికి తీరని లోటన్నారు.ఆమె ఆశయ సాధనకు సీపీఎం పోరాటాలు చేస్తుందన్నారు. సంతాపం తెల్పిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావులు ఉన్నారు.

# పోరాటం చేస్తున్న పంజాబ్ రైతులపై

### -హర్యానా పోలీసులు కాల్పులు యువ రైతు మరణం

### -మరణానికి కారణమైన బిజెపి ప్రభుత్వం మొండి వైఖరిని ఖండించండి

### -సిపిఎం..... సిపిఐ ఎంఎల్ మాస్ లైన్




నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలో ఢిల్లీ సరిహద్దుల్లో పోరాటం చేస్తున్న పంజాబ్ రైతుల పట్ల పోలీసులు కాల్పులు బాసవాయువులు రబ్బర్ బుల్లెట్స్ వంటివి ఉపయోగిస్తూ నిరంకుశ పోలీస్ బుల్లెట్స్ కు 23 సంవత్సరాల యువరైతు బలిని నిరసిస్తూ సిపిఐఎంఎల్,ప్రజా లైన్, ప్రజాపందా,డివిజన్ నాయకులు పగిడి కత్తులు రామదాసు ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూఢిల్లీ లో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం చేయాలనీ రుణమాఫీ పింఛన్ వంటి సౌకర్యాలు కల్పించాలని శాంతియుతంగా ప్రద ర్శన చేస్తుంటే రైతులపై భాష్ప వాయువులు, రబ్బర్ బుల్లెట్స్ వంటివి ప్రయోగిస్తూ నిరంకుశ పోలీస్ బుల్లెట్స్ కు శబకరణ్ అనే 23సంవ త్సరాల యువ రైతు ను బలికొన్నాడు.ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం రైతు సంఘాల తో చర్చలు జరిపి రైతుల డిమాండ్స్ పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి చిర్ర బిక్షం మండల నాయకులు దామల్ల రామదాసు,ఐఎఫ్టియు నాయకులు హీరోలాల్ ఆనంద్,పెద్ద వెంకన్న,రవి తదితరులు పాల్గొన్నారు.